# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

గురువారం | 4 డిసెంబర్ 2025 | పేజీలు 8


# నిరుద్యోగులకు సీఎం రేవంత్ గుడ్ న్యూస్..
# త్వరలోనే 40 వేల ఉద్యోగాల ప్రకటన



హైదరాబాద్ పెన్ పవర్: ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తోన్న నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక యువత ఆకాంక్షలను గుర్తించి 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని.. త్వరలోనే మరో

- మిగతా 2లో...



PROCEEDINGS OF THE COMMISSIONER,
GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
PRESENT: R.V. KARNAN, IAS,
COMMISSIONER, GHMC

No.5353/OP1/AC(A)/GHMC/2025 Dated: 03.12.2025

Sub: GHMC – General Administration – Merger of 27 ULBs into GHMC – Commissioners of Erstwhile ULBs to work as I/c. Deputy Commissioners as a temporary interim measure- Orders – Issued.

Read: 1. Govt. Memo No. 5924/MA(1)/2024 MA&UD (MA) Dept., dated 21.11.2025
2. GO Ms. No. 264 MA & UD (MA) Dept., dated 3.12.2025

<<>>

**ORDER:**

In the reference read 1st above, the Government have proposed the merger of 27 ULBs surrounding GHMC within and just outside the Outer Ring Road into GHMC for Uniform Urban Development, Metropolitan Planning and for Regulatory and Administrative Efficiency.

In the reference 2nd read above, the Government have issued orders merging the 27 Surrounding ULBs into GHMC.

In order to ensure uniform urban governance and to run administration in an efficient manner, the Municipal Commissioners of these 27 Erstwhile Municipalities shall act as Incharge Deputy Commissioners as an interim Measure until further orders:

| Sl. No. | Name of the Circle (Erstwhile ULB) | Name of the Deputy Commissioner (Erstwhile MC) | Zone |
|---|---|---|---|
| 1 | Adibatla | N. Balakrishna | Charminar |
| 2 | Badangpet | P. Saraswathi | Charminar |
| 3 | Bandlaguda Jagir | B. Sharath Chandra | Serilingampally |
| 4 | Jalpally | B. Venkat Ram | Charminar |
| 5 | Manikonda | J. Shankar, Jt. Commissioner (Health),GHMC | Serilingampally |
| 6 | Meerpet | A. Nagamani | LB Nagar |
| 7 | Narsingi | T. Krishna Mohan Reddy | Serilingampally |
| 8 | PeddaAmberpet | S. Ravinder Reddy | LB Nagar |
| 9 | Shamshabad | B. Suman Rao | Charminar |
| 10 | Thukkuguda | A. Vani | LB Nagar |
| 11 | Thurkayamjal | B. Satyanarayana Reddy | Charminar |
| 12 | Boduppal | A. Shailaja | Secunderabad |
| 13 | Dammaiguda | N. Venkat Reddy | LB Nagar |
| 14 | Dundigal | N. Venkateshwara Naik | Kukatpally |
| 15 | Ghatkesar | P. Rajesh | LB Nagar |
| 16 | Gundlapochampalli | R. Venkata Gopal | Kukatpally |
| 17 | Jawahar Nagar | N. Vasantha | Secunderabad |
| 18 | Kompally | N. Krishna Reddy | Kukatpally |
| 19 | Medchal | K. Chandraprakash | Kukatpally |
| 20 | Nagaram | S. Bhaskar Reddy | Secunderabad |
| 21 | Nizampet | Md. Saber Ali | Kukatpally |
| 22 | Peerzadiguda | TSVN Thrilleswar Rao | LB Nagar |
| 23 | Pocharam | S. Nityanand | LB Nagar |
| 24 | Thumkunta | MNR Jyothi | Secunderabad |
| 25 | Ameenpur | A. Jyothi Reddy | Serilingampally |
| 26 | Bollarum | B. Kishan | Kukatpally |
| 27 | Tellapur | S. Ajay Kumar Reddy | Serilingampally |

The above Officers shall work under the supervision of the Zonal Commissioners mentioned above.

The orders shall come into force with immediate effect.

Commissioner,
GHMC

To

# జీహెచ్ఎంసీలో..! 27 "మున్సిపాలిటీలు" విలీనం

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ..

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ విస్తరణలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్ఎంసీ పరిధిలోకి 27 మున్సిపాలిటీలను విలీనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో, ఆయా మున్సిపాలిటీల కమిషనర్లను తాత్కాలికంగా డిప్యూటీ కమిషనర్లుగా నియమిస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ (ఐఏఎస్) ఉత్తర్వులు జారీ చేశారు.. సమగ్ర పట్టణాభివృద్ధి, మెట్రోపాలిటన్ ప్రణాళిక, నియంత్రణా మరియు పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా అభివృద్ధి పరిచేందుకు.. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) లోపలి ప్రాంతాలు మరియు దాని చుట్టుపక్కల ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీలను(యుఎల్బి లు) జీహెచ్ఎంసీలో విలీనం చేశారు.. ఈ విలీనం పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చే వరకు మధ్యంతర చర్యల్లో భాగంగా, ఆయా మున్సిపాలిటీల కమిషనర్లే ఇన్‌చార్జ్ డిప్యూటీ కమిషనర్ లుగా వ్యవహరించనున్నారని, వారు సంబంధిత జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ల పర్యవేక్షణలో పనిచేస్తారని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.. అదిబట్ల, బండ్లగూడా జాగీర్, జల్పల్లి, మణికొండ, మీర్‌పేట్, నార్సింగి, పెద్దఅంబర్‌పేట్, షంషాబాద్, తుక్కుగూడ, తుర్కయాంజల్, బోడుప్పల్, దమ్మాయిగూడ, దుండిగల్, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, జవహర్‌నగర్, కొంపల్లి, మేడ్చల్, నాగారం, నిజాంపేట, పీర్జాదిగూడ, పోచారం, తూముకుంట, అమీన్‌పూర్, బొల్లారం, తెల్లాపూర్ వంటి మున్సిపాలిటీలకు చెందిన కమిషనర్లకు తాత్కాలిక డిప్యూటీ కమిషనర్‌లుగా బాధ్యతలు అప్పగించారు.. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ ఐఏఎస్ వెల్లడించారు..

జీహెచ్ఎంసీలో 27 సమీప మున్సిపాలిటీల విలీనానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.. విలీనం ప్రక్రియ పూర్తయ్యేవరకు ఆయా మున్సిపాలిటీ కమిషనర్లు ఇన్‌చార్జ్ డిప్యూటీ కమిషనర్లుగా వ్యవహరిస్తారని ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ (ఐఏఎస్) బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.. ఉత్తర్వులు కూడా, తక్షణమే అమల్లోకి వచ్చినట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ తెలిపారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 3:

- సమగ్ర పట్టణాభివృద్ధి, మెట్రోపాలిటన్ ప్లానింగ్ లక్ష్యంగా సర్కారు ఈ నిర్ణయం..
- ఆయా మున్సిపల్ కమిషనర్‌లకు తాత్కాలిక డిప్యూటీ కమిషనర్‌లుగా బాధ్యతలు..
- ఇన్‌చార్జ్ డిప్యూటీ కమిషనర్లు సంబంధిత జోనల్ కమిషనర్ల పర్యవేక్షణలో విధులు..
- ఈ విలీనం ప్రక్రియ ముగిసేవరకు తాత్కాలిక ఉప కమిషనర్‌లుగా కొనసాగుతారు..
- ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి: జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్..

# కేటీఆర్ ఇక్కడ రాజకీయం చెయ్..
# రేవంత్ రెడ్డి సహా మేం సిద్ధం

- రాహుల్ గాంధీని విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక
- రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమన్న జగ్గారెడ్డి
- కేసీఆర్ కుటుంబం ఉద్యమం సమయంలో రాజకీయం చేసిందని విమర్శ

హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణలో రాజకీయాలు చేసుకోవచ్చని, ఆయనను ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. అయితే, జాతీయ నాయకుడు రాహుల్ గాంధీని విమర్శిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ కుటుంబం రాజకీయ లబ్ధి పొందిందని ఆరోపించారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని

-2 లో



# పంచాయతీ ఎన్నికల తర్వాత
# భూధార్ కార్డుల పంపిణీ

- భూములు, సర్వే, రిజిస్ట్రేషన్ల శాఖల సమాచారంతో ఒకే పోర్టల్
- ధరణి లెక్కల వివరాలు బయట పెడతాం
- 'రెండేళ్ల పాలన'పై విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్ పెన్ పవర్: గ్రామపంచాయతీ ఎన్నికల తర్వాత భూధార్ కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రారంభిస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను

-2 లో



# పంచాయతీ ఎన్నికల తర్వాత భూధార్ కార్డుల పంపిణీ

- మొదటి పేజీ తరువాయి

ఓ విదేశీ సంస్థకు అప్పగించిందని.. తమ ప్రభుత్వం ఈ పోర్టల్‌ను పూర్తిస్థాయిలో తొలగించనున్నట్లు వెల్లడించారు. దాని స్థానంలో కేంద్రప్రభుత్వానికి చెందిన ఎన్ఐసీ సంస్థ ద్వారా మూడు శాఖలకు సంబంధించిన పోర్టల్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సచివాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు."రాష్ట్రంలో 413 గ్రామాలకు నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలను ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే పూర్తి చేశాం. కొత్త సర్వే నంబర్లు, బై నంబర్లు ఇచ్చాం. ఈ గ్రామాల భూధార్ కార్డులు వచ్చాయి. పంచాయతీ ఎన్నికల తర్వాత సీఎం చేతుల మీదుగా పంపిణీ చేస్తాం. మిగిలిన 408 గ్రామాల్లో పట్టణ ప్రాంతాలు మినహా 373 గ్రామాల్లో రెండో విడత సర్వే చేసి సరిహద్దులు గుర్తిస్తాం. బై నంబర్లు ఇస్తాం. మూడో విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల చొప్పున ఎంపిక చేసి భూధార్ కార్డులిస్తాం. భూములు, సర్వే, రిజిస్ట్రేషన్ల శాఖల సమాచారంతో సింగిల్ పేజీ డిజిటలైజేషన్(ఒకే వేదిక ద్వారా)తో ప్రత్యేక పోర్టల్‌ను 2026 జనవరి నెలాఖరుకల్లా అందుబాటులోకి తీసుకొస్తాం.

**మరో 2,500 మంది సర్వేయర్లు..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించాం. 10,954 గ్రామాలను క్లస్టర్ల వారీగా విభజించి జీపీవోలను నియమించాం. ఇటీవల లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ఆస్తుల రిజిస్ట్రేషన్ల కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించే పరిస్థితికి తెరదించాం. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మూడు దశల్లో స్లాట్ బుకింగ్‌ను ప్రవేశపెట్టడమే కాకుండా ఈ–ఆధార్ సంతకం కూడా అమలు చేస్తున్నాం. దీని ద్వారా డబ్బు, సమయం ఆదా అవుతోంది. ప్రజలకు సౌకర్యంగా ఉండేలా కార్పొరేట్ స్థాయిలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను దశల వారీగా నిర్మిస్తాం. గచ్చిబౌలిలో ఇప్పటికే సీఎం ఒక భవనానికి శంకుస్థాపన చేశారు.

**హిల్ట్ పాలసీపై విమర్శలు సరికాదు**

గత ప్రభుత్వం ఓఆర్ఆర్ లోపల వివిధ కాలుష్యకారక పరిశ్రమలను నియంత్రించేందుకు ఔటర్‌కు వెళ్లాలని జీవోలిచ్చింది. పారిశ్రామిక ప్రాంతాలను రెసిడెన్షియల్ ప్రాంతాలుగా బదిలీ చేసిన ఘటనలున్నాయి. తనకు నచ్చిన వారికి, ముడుపులు ఇచ్చినవారికి అప్పటి పురపాలిక శాఖ మంత్రి భూములు బదిలీ చేశారు. తమ ప్రభుత్వం హిల్ట్ పాలసీపై పూర్తి పారదర్శకంగా ముందుకు వెళ్తోంది. మార్కెట్ విలువలో కొంత శాతం చెల్లించాలని బహిరంగంగానే చెప్పాం. ఇందులో రహస్యమేముంది? ఆనాడు బదిలీ చేసిన పారిశ్రామిక భూముల చిట్టాలను విప్పుతాం. పదేళ్లలో జరిగిన బదిలీలపై వివరాలందిస్తాం. రూ.5 లక్షల కోట్లు అని అనవసర ప్రచారం చేస్తున్నారు. నిజాలు నిలకడ మీద తెలుస్తాయి. 111 జీవో పరిధిలోని ప్రాంతాల్లో కోర్టు ఉత్తర్వులు, చట్ట పరిధి ప్రకారం నిర్మాణాలుంటాయి. 2047 నాటికి జీహెచ్ఎంసీని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తాం" అని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా విలేకరుల ప్రశ్నలకు పొంగులేటి సమాధానమిస్తూ "దేవుళ్లను కించపరిచే విధంగా ఎప్పుడూ ఎవరూ మాట్లాడరు. రాష్ట్రంలో భాజపా బలమెంతో అందరికీ తెలుసు. పవన్‌కల్యాణ్ ఏం మాట్లాడారో తెలియదు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉంది. రాష్ట్రంలో 46 వేల మందికి అక్రిడిటేషన్ కార్డులివ్వాలనే ప్రతిపాదన ఉంది" అని చెప్పారు. సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్, స్టాంపులు–రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ రాజీవ్‌గాంధీ హనుమంత్ పాల్గొన్నారు.

**రెండు జిల్లాల సర్వే నివేదిక సమర్పిస్తాం**

ధరణిలో జరిగిన అక్రమాలపై పైలట్ ప్రాజెక్టు కింద రెండు జిల్లాల్లో విచారణ చేపట్టాం. త్వరలో నివేదిక వివరాలు బయటపెడతాం. వాటి ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా విచారణ చేపట్టి అక్రమార్కుల భరతం పడతాం. రాష్ట్రంలో ఇప్పటి వరకు వచ్చిన భూసమస్య దరఖాస్తుల్లో అర్హమైన వాటిని గుర్తించి జనవరి నెలాఖరులో పరిష్కరిస్తాం. ఆ తర్వాత రెవెన్యూ ట్రైబ్యునల్‌ను ఏర్పాటు చేసి భూ వివాదాలు లేకుండా చేస్తాం.

## నిరుద్యోగులకు సీఎం రేవంత్ గుడ్ న్యూస్.. త్వరలోనే 40 వేల ఉద్యోగాల ప్రకటన

- మొదటి పేజీ తరువాయి

40 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ రెండున్నరేండ్ల పాలన పూర్తయ్యేసరికి లక్ష ఉద్యోగాల భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్?పై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రధానంగా దృష్టి పెట్టిందని తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా బుధవారం (డిసెంబర్ 3) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్?లో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు.

అనంతరం బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. బహుజన సామ్రాజ్యం కోసం సర్దార్ సర్వాయి పాపన్న పునాదులు వేశారని అన్నారు. 2001లో హుస్నాబాద్ ప్రాంతం నుంచే తెలంగాణ ఉద్యమం మొదలైందని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తామని 2004న కరీంనగర్ గడ్డపై ఇచ్చిన మాటను సోనియా గాంధీ నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. 60 ఏండ్ల ఆకాంక్షను నెరవేర్చిన గొప్ప నాయకురాలు సోనియా అని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న గ్లోబల్ సమ్మిట్?కు రావాలని సోనియా గాంధీని ఆహ్వానించామని తెలిపారు. దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ స్ఫూర్తితోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని పేర్కొన్నారు. హుస్నాబాద్ అంటే తనకు సెంటిమెంట్ అని మాజీ సీఎం కేసీఆర్ చెబుతారు.. కానీ బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో హుస్నాబాద్ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. కేసీఆర్?కు నిజంగా హుస్నాబాద్?పై ప్రేమ ఉంటే గౌరెల్లి రిజర్వాయర్ ఎందుకు పూర్తి కాలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయంలో గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల మాత్రమే డెవలప్ అయ్యాయని విమర్శించారు. కుండపల్లి, గౌరెల్లి రిజర్వాయర్లు పూర్తి చేసే బాధ్యత నాదని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు.

## కేటీఆర్ ఇక్కడ రాజకీయం చెయ్.. రేవంత్ రెడ్డి సహా మేం సిద్ధం

- మొదటి పేజీ తరువాయి

విమర్శించే స్థాయి, ప్రశ్నించే హక్కు కేటీఆర్‌కు లేదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమని, కేసీఆర్ కుటుంబం ఉద్యమం జరుగుతున్నప్పుడే రాజకీయంగా ఎదిగిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విలువల్లేని రాజకీయాలు ఏమాత్రం మంచిది కాదని ఆయన హితవు పలికారు. కేటీఆర్‌కు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ గురించి మరోసారి ఇష్టానుసారంగా మాట్లాడవద్దని అన్నారు.

కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని గుర్తు చేశారు. కేటీఆర్ తెలంగాణలో రాజకీయం చేసుకోవచ్చని, కానీ రాహుల్ గాంధీని విమర్శించవద్దని ఆయన తేల్చి చెప్పారు.

## వాహనదారులు సరైన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలి

**రాజన్న సిరిసిల్ల: పెన్ పవర్:**వాహనదారులు తప్పనిసరిగా సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని ఏ ఎం వి ఐ రజనీ దేవి పేర్కొన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఇల్లంతకుంట మండలంలో వాహనాల తనిఖీలను చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించాలని సూచించారు అగ్రికల్చర్ పేరుతో ఉన్న ట్రాక్టర్లను రవాణాకు వినియోగించరాదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారము వాహనాల నంబర్ ప్లేట్లు కల్గిఉండాలి. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని సూచించారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.



తనిఖీలలో 10 వాహనాలను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# చోరీకి గురైన 65 మొబైల్ ఫోన్లను (సుమారు 60 లక్షల విలువగల) బాధితులకు అందజేత

**జిల్లాల్లో 83%శాతంమొబైల్ ఫోన్ల రికవరీ : జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**రాజన్న సిరిసిల్ల: పెన్ పవర్:** జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి పోయిన , చోరీకి గురైన సుమారు 60 లక్షల రూ. విలువ గల 65 ఫోన్ల ఆచూకీ మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగురాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేసి జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా ఈరోజు సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్ మాట్లాడుతూప్రస్తుత రోజుల్లో.మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైల్లో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన నేరగాళ్లు మొబైల్

దొంగిలించి వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే,గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు.మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగతసమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుం దన్నారు.ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే CEIR పోర్టల్ ( https://www.ceir.gov.in ) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు జిల్లా ప్రజలు ఎవరైనా



సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగాతీసుకోవాలని సూచించారు సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలుమోసాలకు గురి అవుతున్నారని అన్నారు ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు

జిల్లాలో ఇప్పటి వరకుసీఈఐఆర్ పోర్టల్ ద్వారా 2183 ఫోన్లు గుర్తించి సబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకి అందించడం జరిగింది.సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ 83 % రికవరీ చేసి బాధితుల కు

అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్ కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు

పోయిన మొబైల్ ఫోను మళ్లీ దొరకదనుకున్న మొబైల్ ఫోన్ జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీ కి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఐ యాదగిరి,కానిస్టేబుల్ రాజా తిరుమలేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# బుద్ధారం చెక్‌పోస్ట్‌పై ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.సునిత రెడ్డి,

## చట్టవిరుద్ధ రవాణాపై ఎప్పటికప్పుడు పోలీసు కట్టడి

**వనపర్తి: పెన్ పవర్:** గ్రామపంచాయతి ఎన్నికల నేపథ్యం – అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సిబ్బందికి స్పష్టమైన దిశానిర్దేశం. గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగానిబంధనల అమలులో ఏ మాత్రం రాజీ లేకుండా, అక్రమ నగదు–మద్యం రవాణాను పూర్తిగా అరికట్టే దిశగా చెక్‌పోస్టులు కఠిన నిఘా కేంద్రాలుగా పనిచేయాలని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి ఐపీఎస్.స్పష్టం చేశారు.

గ్రామపంచాయతి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గోపాలపేట్ పోలీ స్టేషన్ పరిధిలోని బుద్దారం చెక్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి ఐపీఎస్ ఆకస్మికంగా పరిశీలించారు.

చెక్‌పోస్ట్ వద్ద నిర్వహిస్తున్న వాహనతనిఖీలను ప్రత్యక్షంగా పరిశీలించారు.సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్ నమోదులను




పరిశీలించి పలు సూచనలు చేశారు.వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎన్నికల ప్రభావానికి దారి తీసే అక్రమ నగదు, మద్యం,విలువైన వస్తువుల రవాణాను అరికట్టాలని ఆదేశించారు.ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలు చోటుచేసుకోకుండా కఠినంగా పర్యవేక్షించడంమన బాధ్యత" అని పేర్కొన్నారుఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు గమనించినప్పుడు వెంటనే పోలీసులుకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపైఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం పోలీసుల కర్తవ్యమైత అక్రమ డబ్బు, మద్యం ప్రలోభాలను నిరోధించడం ప్రజల భాగస్వామ్యం. అందరూ అప్రమత్తంగాఉండాలని ఎస్పీ అన్నారు.

# మంథనిలో మహాగణపతికి అథర్వ శీర్ష సహస్ర అభిషేకం

**హైదరాబాద్ పెన్ పవర్:**మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి దేవాలయంలో బుధవారం 107వ గణపతి అధర్వ శీర్ష సహస్ర అభిషేకం కార్యక్రమాన్ని సహస్ర అభిషేక సమన్వయకర్త మహావాది వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మంథని శ్రీ మహా గణపతి వారికి 107 వ గణపతి అథర్వశీర్ష సహస్ర అభిషేకం (వెయ్యి సార్లు),మన్యు సూక్త అభిషేకం 108 సార్లు జరిపించారు.

మార్గశీర్ష శుక్ల పక్ష త్రయోదశి పర్వ దినాన్ని హనుమత్ వ్రతం అని కూడా అంటారని ఈ పవిత్ర మైన త్రయోదశి నాడు హనుమంతుడు అశోక వనములో సీతా అమ్మవారిని కనుగొన్న రోజు అని వారు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ఇదే రోజు అభిషేకం నిర్వహిస్తున్నారు.తదనంతరం గాయత్రి వైదిక సంస్థ వరంగల్ వారి సౌజన్యం తో దత్త నవరాత్రుల్లో భాగంగా దత్త గుడి లో అన్న ప్రసాద వితరణ చేపట్టారు.

ఈ కార్యక్రమంలో అవధాని మోహన్ శర్మ, నల్లగొండ శ్రీనివాస్, కొండెల బలరాం, బుర్ర రామకిషన్, రామడుగు మారుతి, రాంపల్లి సదాశివ్, దహగం రజనీకాంత్ శర్మ, యేలిశెట్టి శివ రామకృష్ణ, సువర్ణ మురళి, లోకే రాధ కిషన్, చక్రగారి భూషణ్ రావు,పల్లి దత్తు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ లో పేలుడు..కుక్క మృతి



**భద్రాద్రి కొత్తగూడెం పెన్ పవర్:**కొత్తగూడెం రైల్వే స్టేషన్ లో బాంబు కలకలం రేపింది. బుధవారం ఉదయం రైల్వేస్టేషన్ మొదటి ప్లాట్ ఫారం పై గుర్తు తెలియని వ్యక్తులు నల్ల సంచిలో బాంబు పెట్టారు. వీధి కుక్క రైల్వే ట్రాక్ పై ఉన్న బాంబు ను కొరకడంతో భారీ శబ్దంతో పేలింది. దాంతో కుక్క అక్కడి అక్కడే మృతి చెందింది. రైల్వేస్టేషన్ లో ఉన్న ప్రయాణికులు భారీ శబ్దం రావడంతో పరుగులు తీశారు. ప్రయాణికుల సమాచారంతో 3వ పట్టణ పోలీసులు రంగప్రవేశం చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు జగిలాలతో ఇంకా ఏమైనా బాంబులు ఉన్నాయాని పరిశీలిస్తున్నారు..

# జానపాడు లో రైతన్నా - మీకోసం కార్యక్రమం

**హైదరాబాద్ పెన్ పవర్:**వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, రైతుల జీవితాలకు కొత్త దిశనిచ్చేందుకు వ్యవసాయంలో పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు అన్నదాత సుఖీభవ ఇంటింటి ప్రచారంలో భాగంగానిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమమే "రైతన్నా.. మీకోసం" రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు గురజాల నియోజకవర్గంపిడుగురాళ్ల మండలం జానపాడు గ్రామం నందు ఇంటింటికి తిరిగి రైతులకు కరపత్రాలను అందించి వ్యవసాయంలో పంచ సూత్రాల అమలు గురించి యరపతినేని రైతులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయంలో ప్రకృతి సహజ సిద్ధ పద్ధతులను ఉపయోగించి పెట్టుబడి తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని రైతుల తెలియచేయటం జరిగింది.

# డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ జయంతి



**హైదరాబాద్ పెన్ పవర్:**భారత స్వాతంత్ర్య సమరయోధుడు భారతదేశ మొదటి రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ జయంతిని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డనియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని పాంపల్లి రోడ్డు వైపు ఉన్న ఇండియన్ గ్లోబల్ హైస్కూల్ లో కరస్పాండెంట్ వై దస్తగిరి భాష వి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలోఉపాధ్యాయులు విద్యార్థులు డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ చిత్రపటానికి పూలమాల అర్పించి భారత్ మాతాకీ జై బాబు రాజేంద్రప్రసాద్ జి కి జై వందేమాతరం జయహో భారత్ అంటూ నినాదాలతో జాతీయ జెండాలతోదేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ దేశంలో అత్యున్నత పదవి పొందిన తొలి వ్యక్తి మన దేశ రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్గారు తన అధికారాన్ని సామాన్యుని సంక్షేమం కోసం విద్యార్థుల విద్య కోసం విదేశీ విధానంలో దౌత్య సంబంధాల కోసం ఎనలేని కృషిచేసిన మహోన్నత వ్యక్తి ఒక ఉపాధ్యాయునిగా, న్యాయవాదిగా, మంచి రచయితగా,
గొప్ప స్వతంత్ర సమరయోధుడిగా, గొప్ప వక్తగా, రాష్ట్రపతిగా భారతీయుల గుండెలలో చిరస్మయుడుగా నిలిచిపోయి ప్రజల చేత ముద్దుగా బాబుగా పులపించుకున్న దేశ రత్న బాబు రాజేంద్ర ప్రసాద్ గారు వారు భారత రాజ్యాంగ పరిషత్తుకు అధ్యక్షుడిగా ఎనలేని కృషి చేశారు 1950 సంవత్సరం భారతదేశము గణతంత్ర రాజ్యాంగ అవతరించిన తర్వాత రాజ్యాంగ పరిషత్తు ద్వారా మొదటి రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డా మహోన్నత వ్యక్తి రెండుసార్లు రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డ బాబు రాజేంద్రప్రసాద్ జీవిత చరిత్ర విద్యార్థులకు ఆదర్శం వారు గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితులై సహాయ నిరాకరణ ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమం లో
పాల్గొని జైలు శిక్ష అనుభవించిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు బ్రిటిష్ వారి పరిపాలనలో బీహార్లో భూకంపం వచ్చినప్పుడు జైలు నుండి విడుదలై 38 లక్షలు ప్రజల నుండి విరాళాలు సేకరించి నిరాశ్రయులకు
సహాయం చేసిన సేవాస్ఫూర్తి మహోన్నతమైనది

# దివ్యాంగులు ఆత్మస్థైర్యం తో ముందుకు వెళ్లాలి

**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:**

దివ్యాంగులు ఆత్మస్థైర్యం తో ముందుకు వెళ్లాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఆటల పోటీల కార్యక్రమం బుధవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని, ఆటల పోటీలు ప్రారంభించారు ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమఅగ్రవాల్ మాట్లాడుతూ.. దివ్యాంగులు అందరితో పాటు చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ఆసుపత్రిలో సెర్ప్ ఆధ్వర్యంలో త్వరలో యూడీఐడీ కేంద్రం అందుబాటులోకి రానున్నదని తెలిపారు. దానిలో పూర్తిస్థాయిలో సేవలు అందుతాయని పేర్కొన్నారు డే కేర్ సెంటర్ సేవలు సైతం త్వరగా అందుబాటులోకివచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. రెగ్యులర్ గా శిబిరాలు నిర్వహిస్తూ అలింకో ద్వారా సహాయ ఉపకరణాలు అందిస్తున్నామని తెలిపారు అనంతరం సిరిసిల్ల పట్టణానికిచెందిన శ్రీ లక్ష్మీ వికలాంగుల సంఘానికి ఎస్ బీ ఐ ఆధ్వర్యంలో రూ. 8 లక్షల బ్యాంక్ లింకేజ్ రుణం పత్రాన్ని ఆ సంఘం బాధ్యులకు ఇంచార్జి కలెక్టర్ అందజేశారు ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులను సన్మానించారు
కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇంచార్జి జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల: పెన్ పవర్:**గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆర్ఓ కేంద్రంలోనామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. నామినేషన్ తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలు నింపాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించిన తరువాత వారితో ఎన్నికల నియమావళి, వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు.కేజీ టూ పీజీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో తరగతి గదిలో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం మెనూపై ఆరా
తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి రెడ్డి, ఇంచార్జి ఎంపీడీఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ తో రేవంత్ భేటీ

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి న్యూఢిల్లీలో బిజీబిజీగా ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో వరుస భేటీలు అవుతున్నారు. మొదటగా ఉదయం 11 గంటలకు పార్లమెంట్ లో ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు హాజరుకావాలని ఆహ్వానించారు. హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు హాజరుకావాలని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆహ్వానించారు..పార్లమెంట్ లో కేంద్ర మంత్రిని సీఎం కలిశారు. ఈ సందర్భంగా సమ్మిట్ లో ఆవిష్కరించనున్న విజన్ డాక్యుమెంట్ గురించి కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. సీఎం వెంట ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, కుందూరు రఘువీర్ రెడ్డి, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ కడియం కావ్య, గడ్డం వంశీ కృష్ణ, అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్కు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను ఆహ్వానించారు. పార్లమెంట్‌లో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను, కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను ముఖ్యమంత్రి విడివిడిగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులకు 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్' లక్ష్యాలను వివరించారు. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించి.. ఆహ్వాన పత్రికను అందించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీలు, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ భేటీలో ఉన్నారు.

## సంచార్ సేథీపై బ్యాక్ టర్న్..,,

**హైదరాబాద్ పెన్ పవర్:**

మొబైల్ ఫోన్‌లలో సంచార్ సాథీ యాప్ ప్రీ-ఇన్‌స్టలేషన్‌పై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ప్రతిపక్షాల నుంచి వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో, ఈ యాప్ ప్రీ-ఇన్‌స్టలేషన్ తప్పనిసరి కాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు ముందస్తు ఇన్‌స్టలేషన్ ఉత్తర్వును వెనక్కి తీసుకుంది. కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో, అలాగే ఇప్పటికే ఉన్న పరికరాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలని టెలికమ్యూనికేషన్స్ విభాగం (డీవోటీ) నవంబర్ 28న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఈ నిర్ణయంపై ఇప్పుడు కేంద్రం వెనక్కి తగ్గింది. సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం సంచార్ సాథీ యాప్‌ను ముందస్తుగానే ఇన్‌స్టాల్ చేసి ఇవ్వాలన్న కేంద్రం ఆదేశాలు దుమారం రేపాయి. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడటమేనని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే, యాప్‌ను ఇన్‌స్టాల్ చేసినప్పటికీ, వినియోగదారులు తొలగించుకోవచ్చని, రిజిస్టర్ అయిన తర్వాతే అది పనిచేయడం ప్రారంభిస్తుందని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అయినప్పటికీ, ప్రతిపక్షాలు తమ ఆందోళనను కొనసాగించాయి. ఇదిలా ఉండగా, ఇప్పటికే 1.5 కోట్ల మందికి పైగా సంచార్ సాథీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు.

## నా మాటలు వక్రీకరించారు

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఉత్తర భారతదేశంలో బీజేపీ తనను పాప్యులర్ చేస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులను ఆయన కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వం తన నేతృత్వంలో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. నిన్న డీసీసీ అధ్యక్షుల సమావేశంలో తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.హిందూ సమాజం వంటిదే కాంగ్రెస్ పార్టీ అని అంతర్గతంగా జరిగిన కార్యక్రమంలో తాను పేర్కొన్నానని ఆయన అన్నారు. పార్టీ నేతగా ఎలా పని చేయాలనే అంశాన్ని వివరిస్తున్న క్రమంలో తాను చేసిన వ్యాఖ్యలపై విమర్శలు చేయడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ డిపాజిట్ కోల్పోయిందని, ఆ ఆవేదనతోనే తన వ్యాఖ్యలను వివాదాస్పదం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన అంశాలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.హిందూ మతంలో కోట్లాది మంది దేవతలు ఉన్నారని, వివాహం కానివారికి హనుమంతుడు, రెండు పెళ్లిళ్లు చేసుకునేవారికి మరొక దేవుడు, మద్యపానం చేసేవారికి ఇంకొక దేవుడు ఉన్నారని, అదేవిధంగా మల్లమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ వంటి దేవతలు కూడా ఉన్నారని డీసీసీ అధ్యక్షుల సమావేశంలో ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. కల్లు పోసి, కోడిని బలిచ్చే వారికి ఒక దేవుడు, పప్పన్నం తినేవారికి సైతం ఒక దేవుడు ఉన్నారని, మనకు అన్ని రకాల దేవుళ్లు ఉన్నారని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పంచాయితీ సిత్రాలు..
## తండ్రి కొడుకుల మధ్య పోటీ

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పలు ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కొన్ని గ్రామాల్లో సర్పంచ్ పదవులను వేలం వేస్తున్నారు. గ్రామాభివృద్ధి కోసం ఈ వేలం నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. మరికొన్ని గ్రామాల్లో బంధువులు, స్నేహితులు పోటీ పడుతున్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సిలింగాపుర్ గ్రామంలో తండ్రీకొడుకులు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ పడుతుండటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.గ్రామంలో సర్పంచ్ స్థానానికి తండ్రి మానెగళ్ల రామకృష్ణయ్య, కుమారుడు వెంకటేశ్ నామినేషన్లు దాఖలు చేశారు. ఈ గ్రామంలో 1,563 మంది ఓటర్లు ఉన్నారు. ఇక్కడ సర్పంచ్ స్థానానికి మొత్తం 10 నామినేషన్లు దాఖలయ్యాయి.నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామ పంచాయతీలో కనకదుర్గమ్మ ఆలయ నిర్మాణం, గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్ పదవిని ఏకగ్రీవం చేయాలని నిర్ణయించారు. వేలం వేయగా సర్పంచ్ పదవిని రూ. 73 లక్షలకు మహమ్మద్ సమీనా ఖాసీమ్ అనే మహిళ దక్కించుకున్నారు.జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలోనూ వేలం పాటలో ఒక వ్యక్తి సర్పంచ్ పదవిని దక్కించుకోగా, గ్రామస్తులు కొందరు సర్పంచ్ వేలంపై పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనకు సంబంధించి 10 మందిని బైండోవర్ చేసినట్లు తహసీల్దారు తెలిపారు.

# రేవంత్ అధికార దుర్వినియోగం చేస్తున్నారు



**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రజాధనంతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఎన్నికల కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్నా సీఎం టూర్ షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి మేము అభ్యంతరం చెబుతున్నామని.. అర్బన్ ఏరియాల్లో ప్రజాధనంతో మీటింగ్ పెట్టి సర్పంచ్ ఎన్నికల్లో సీఎం ఓట్లు అడిగే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ టూర్ మీద ఆంక్షలు పెట్టాలి. లేదంటే నిలిపివేయాలని మొదటి రోజే మేము డిమాండ్ చేశామని.. ఎన్నికల కమిషన్ కు లేఖ కూడా రాశామన్నారు. ఆ సందర్భంగా ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి సూచిస్తామని ఈసీ అధికారులు మాకు చెప్పారు. కానీ సీఎం మాట్లాడిన మాటలు కచ్చితంగా మొరల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించే విధంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటల కాపీలను మేము ఈసీకి అందజేశామని.. గతంలో సర్పంచ్ ఎన్నికల సమయంలో రాష్ట్రం మొత్తం ఎలక్షన్ కోడ్ ఉండేదన్నారు. కానీ ఆ తర్వాత మున్సిపాలిటీ పరిధిలో కోడ్ లేకుండా మినహాయింపు తెచ్చారని ఈ లూప్ హోల్స్ అడ్వంటేజ్ గా చేసుకొని సీఎం ప్రయోజనం పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ధనంతో నిన్న స్కూల్ పిల్లలను నింపి మీటింగ్ పెట్టారు.రాష్ట్రంలో ఫెయిర్ అండ్ ఫ్రీ గా ఎన్నికలు జరగాలంటే వెంటనే సీఎం టూర్ ని నిలిపివేయాల్సిందేనన్నారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరుతామని కవిత ప్రకటించారు. అదే విధంగా చాలా ఏరియాల్లో యాక్షన్ నిర్వహిస్తూ సర్పంచ్ పదవిని సొంతం చేసుకుంటున్నారు. ఇది ఏమాత్రం సరికాదు. గద్వాల్ లో కొన్ని ఊర్లలో ఆగడాలను కూడా ఈసీ దృష్టికి తీసుకెళ్లాం. నల్గొండలో బీసీ బిడ్డను నిర్బధించి గెలవాలని చేసిన ప్రయత్నాన్ని కూడా చెప్పామన్నారు. సీఎం మాత్రం తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఇప్పుడు మేము ఇచ్చిన ప్రూఫ్స్ తో కచ్చితంగా ఈసీ అధికారులు చర్య తీసుకోవాల్సిన అవసరముందన్నారు. కాంగ్రెస్ పార్టీ మీటింగ్ పెట్టుకుంటే సరే. కానీ ప్రజాధనంతో ఇలా చేయటం సరికాదన్నారు. ఎన్నికల కోడ్ రాజకీయ పార్టీలు ఎలా ఉల్లంఘిస్తాయన్న దానిపై నేను చాలా స్టడీ చేశానని.. ఈ అంశాన్ని మిగతా ప్రతిపక్షాలు కూడా సీరియస్ గా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఓ పక్క ఓటు చోరీ గురించి కేంద్ర ఎన్నికల సంఘం పట్టించుకోవటం లేదని రాహుల్ గాంధీ గారు అంటారు. కానీ ఇక్కడ కూడా సీఎం కోడ్ ఉల్లంఘన చేస్తున్నారు. దాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం సీరియస్ గా తీసుకోవాలని స్పష్టం చేశారు. మేము ఇచ్చిన ఫిర్యాదు పై రేపు కూడా స్పందించకపోతే మళ్లీ, మళ్లీ రిప్రజెంటేషన్ ఇస్తామని.. అదే విధంగా మీడియా ద్వారా ప్రజలకు ఈ అంశాన్ని జాగృతం చేసే ప్రయత్నం చేస్తూనే ఉంటామని ప్రకటించారు.

# సమాచారం లీక్ చేస్తున్న వాళ్లు..వారేనా

**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ లోని ఔటర్ లోపల పరిశ్రమల భూములను మల్టీ-యూస్ జోన్లుగా మార్చే 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ )'పై తీసుకున్న నిర్ణయం ముందే బయటకు లీక్ అవడాన్ని సీరియస్ గా తతీసుకుంందది. జీవో GO-27 విడుదలకు ముందే విపక్షాలకు సమాచారం అందడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. అంతర్గతంగా ఏమి జరిగిందో తేల్చేందుకు విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. పరిశ్రమల శాఖలో పాలసీ తయారీ దశలోనే లీక్ జరగడంపై ఉన్నతాధికారులు శాఖాపరమైన విచారణకు ఆదేశించారు%ఎ×ూ% పాలసీకి సంబంధించిన ఫోటోషాప్ స్లైడ్స్ బయటకు లీక్ అయినట్టు గుర్తించారు. ఇవి పాలసీ డ్రాఫ్ట్ లేదా క్యాబినెట్ నోట్‌ల నుంచి తీసుకున్నవిగా తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించి, %ఎ×ూ% పాలసీని రూ.5 లక్షల కోట్ల భూమి మోసం గా ఆరోపించారు. అప్పటికి ప్రభుత్వం జీవో జారీ చేయలేదు. జీవో విడుదలకు ముందే పాలసీ వివరాలు బయటపడ్డాయి. కేటీఆర్ ఈ లీక్ సమాచారంతోనే ప్రెస్‌మీట్‌లో ప్రభుత్వంపై దాడి చేశారు. తర్వాత ప్రభుత్వం GO-27 విడుదల చేసింది. ఈ ఆర్డర్‌లో ఔటర్ రింగ్ రోడ్ ( లోపల 22 పరిశ్రమల పార్కుల్లో 9,292 ఎకరాల భూములను కమర్షియల్, రెసిడెన్షియల్ ఉపయోగాలకు మార్చే వివరాలు ఉన్నాయి.ఈ టైమ్‌లైన్ ప్రకారం, పాలసీ తయారీ దశలో సమాచారం లీక్ అయినట్టు స్పష్టమవుతోంది. ప్రభుత్వం ఈ లీక్‌ను తీవ్రంగా తీసుకుని, ముఖ్యమంత్రి కార్యాలయం (%జమీ%) , చీఫ్ సెక్రటరీ ఆఫీస్‌లు కోవర్టులను గుర్తించేందుకు చర్యలు తీసుకున్నాయి. పరిశ్రమల శాఖలో పాలసీ తయారీ సమయంలో లీక్ చేసినవారిని తేల్చేందుకు విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో మిడ్-లెవల్ అధికారులు, మంత్రుల ఆఫీసుల సిబ్బంది, సీనియర్ అధికారుల చాంబర్లు అన్నింటిపై నిఘా పెట్టి విచారణ జరిపారు.ప్రభుత్వానికి సంబంధించిన అత్యంత కీలక సమాచారం ఇలా బయటకు వెళ్లడాన్ని తేలికగా తీసుకుంటే ఇక ప్రతి నిర్ణయమూ అలా చేరిపోతుందని ప్రభుత్వం భావించింది. అంతర్గతంగా ఏం జరిగిందనే దానిపై విజిలెన్స్ విచారణ పూర్తి

చేసి నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. మంగళవారం సిఎస్ రామకృష్ణారావు కు విజిలెన్స్ రిపోర్ట్ అందడంతో.. చర్యలు తీసుకోనున్నారు. లీక్ కు కారణం ఎవరు అనేది, అసలు ఏం జరిగింది అనే దానిపై విజిలెన్స్ పూర్తి రిపోర్టు అందించింది. ప్రభుత్వ పెద్దలు ఇలా ఎంత కాలం నుంచి సమాచారాన్ని విపక్షాలకు పంపిస్తున్నారు.. ఇతర శాఖల్లో ఎంత మంది ఉన్నారో మొత్తం ఆరా తీస్తోంది. ప్రస్తుతం నివేదిక సీఎం టేబుల్ పై ఉన్నట్లుగా తెలుస్తోంది.

# ఎస్పీ బాలు విగ్రహం ఏర్పాటు చేయడంపై వివాదం

**హైదరాబాద్ పెన్ పవర్:**
తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఆవిష్కరణకు ముందే వివాదం మొదలైంది. ఈ నెల 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రవీంద్రభారతి ప్రాంగణంలో గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అందులో భాగంగా నటుడు శుభలేఖ సుధాకర్‌తో పాటు కమిటీ సభ్యులతో కలిసి పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం నాడు రవీంద్ర భారతిలో విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలించారు.లెజెండరీ సింగర్ ఎస్పీ బాలు విగ్రహం రవీంద్రభారతిలో ఏర్పాటు చేయడంపై వివాదం మొదలైంది. "రవీంద్రభారతి ప్రాంగణంలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఎందుకు?" అని తెలంగాణ ఉద్యమకారుడు పృథ్వీరాజ్ ఈ విగ్రహ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే అంశంపై పృథ్వీరాజ్ మాట్లాడుతుండగా.. అక్కడికి చేరుకున్న సినీ నటుడు శుభలేఖ సుధాకర్ ఆయన మాటలను అడ్డుకుని వారించే ప్రయత్నం చేశారు. తనను అడ్డుకోవడానికి మీరు ఎవరు, మీకు ఏం హక్కు ఉందని ఉద్యమకారుడు ప్రశ్నించారు. కెమెరా ఎందుకు లాక్కుంటున్నారు, భావ ప్రకటనా స్వేచ్ఛ అందరికి ఉంటుందని, ఇలా కెమెరాలు లాక్కుని, మాట్లాడకుండా అడ్డుకునే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. శుభలేఖ సుధాకర్ సర్దిచెప్పే ప్రయత్నం చేయగా వారి మధ్య కాసేపు వాగ్వాదం జరిగింది. ఇందుకు సంబంధించిన విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో ఏర్పాటు చేయడం సరికాదన్నారు. తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ వారి విగ్రహాలు ఎందుకు అని ప్రశ్నిస్తూ.. ఎస్పీ బాలు తెలంగాణ వ్యతిరేకి అని సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు పదేళ్ల కిందట తెలంగాణ గీతాన్ని ఆలపించే గౌరవం ఆయనకు ఇవ్వగా అందుకు ఎస్పీ బాలు నిరాకరించారని పృథ్వీరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడిందన్న లైన్లను పాట నుంచి తొలగించాలని, అప్పుడే పాడతానని చెప్పిన బాలు విగ్రహాన్ని తెలంగాణలో ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని పృథ్వీరాజ్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు పృథ్వీరాజ్ మరిన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్పీ బాలు విగ్రహాన్ని తెలంగాణలో పెట్టాల్సిన అవసరం లేదని, తెలంగాణ రాష్ట్రంలో పుట్టిన ఎందరో ప్రముఖులు ఉన్నారని, ముందుగా వారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో తెలంగాణ రాష్ట్ర గీతాన్ని పాడేందుకు నిరాకరించిన వ్యక్తి ఎస్పీ బాలు విగ్రహం ఇక్కడ అవసరం లేదన్నారు. తెలంగాణలోని సిరిసిల్లకు చెందిన పైడి జయరాజ్ జాతీయ స్థాయిలో 8 భాషల్లో సినిమాలు చేశారు. ప్రభాకర్ రెడ్డి లాంటి వ్యక్తి తెలంగాణకు సినిమా వాళ్ల వస్తే తన భూములు దానం చేశారని గుర్తుచేశారు.జానపద సినిమాలతో ఖ్యాతిగాంచిన కత్తి కాంతారావు, ముచ్చర్ల సత్యనారాయణ, వరంగల్ శంకర్, సారంగపాణి, గద్దర్ లాంటి వారి విగ్రహాలు పెట్టడానికి బదులుగా ఏపీకి చెందిన వారి విగ్రహం ఏర్పాటు చేయడం సరికాదని, దీనిపై పోరాటం చేస్తామని ఉద్యమకారుడు పృథ్వీరాజ్ స్పష్టం చేశారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, పైడి జయరాజ్ లాంటి తెలంగాణ ప్రముఖుల విగ్రహాలు పెడితే మంచిదన్నారు. ఎస్పీ బాలు లగడిపాటి లాంటి వ్యక్తి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎందరో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించారని, ఈ గడ్డమీద పుట్టిన, ఈ ప్రాంతానికి చెందిన ప్రముఖుల విగ్రహాలు ఆవిష్కరించాలన్నారు. డిసెంబర్ 14న చేయనున్న ఎస్పీ బాలు విగ్రహ ఆవిష్కరణను అడ్డుకుని తీరాలని ఉద్యమకారుడు పిలుపునిచ్చారు.

# ఎంసీడీ ఎన్నికల్లో బీజేపీ.. హవా..

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ హవా చూపించింది. 12 డివిజన్లకు జరిగిన ఉపఎన్నికల్లో 7 స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. మిగతా ఐదు స్థానాల్లో మూడింటిని ఆమ్ ఆద్మీ పార్టీ.. ఒకటి కాంగ్రెస్ గెలుచుకోగా.. మరో స్థానంలో ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపొందారు. నవంబర్ 30న జరిగిన ఎన్నికల ఫలితాలను (డిసెంబర్ 3న) ప్రకటించారు.ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ లోని 12 వార్డులకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. తొలి రౌండ్ల నుండి ప్రకటించిన ఫలితాల వరకు, అనేక స్థానాల్లో ఆసక్తికరమైన పోటీలు జరిగాయి. కొన్ని ప్రాంతాలలో, బీజేపీ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించగా, మరికొన్ని చోట్ల, ఆప్ తన ఉనికిని చాటుకుంది. ఇక, కాంగ్రెస్ పార్టీ కూడా కీలక స్థానాన్ని గెలుచుకోవడం ద్వారా అందరినీ ఆశ్చర్యపరిచింది. బీజేపీకి చెందిన రేఖా రాణి దివాన్ కలాన్‌లో 5,637 ఓట్ల తేడాతో ఘన విజయం సాధించింది.




**సంగం విహార్‌లో కాంగ్రెస్ ఘన విజయం**
సంగం విహార్ వార్డులో కాంగ్రెస్ గెలుచుకుని అద్భుతమైన పునరాగమనం చేసింది. కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ చౌదరి 12,766 ఓట్లను సాధించగా, బీజేపీకి చెందిన సుభ్రజిత్ గౌతమ్ 9,138 ఓట్లతో రెండవ స్థానంలో నిలిచారు. చాలా కాలం తర్వాత ఈ విజయం కాంగ్రెస్‌కు మనోధైర్యాన్ని పెంచింది.

**ఆప్ ఆధీనంలోకి దక్షిణ పూరి**
దక్షిణ పూరి వార్డులో ఆమ్ ఆద్మీ పార్టీ తన బలమైన పట్టును నిలబెట్టుకుంది. ఆప్ అభ్యర్థి రామ్ స్వరూప్ కనోజియా 12,372 ఓట్లతో గెలుపొందగా, బీజేపీకి చెందిన రోహిణి 10,110 ఓట్లతో రెండవ స్థానంలో నిలిచారు. ఈ విజయం దక్షిణ ఢిల్లీలో ఆప్ పట్ల ప్రజల విశ్వాసానికి చిహ్నంగా భావిస్తున్నారు.

చాందినీ చౌక్, షాలిమార్ బాగ్‌లలో బీజేపీ
చాందినీ చౌక్ వార్డులో బీజేపీ తన పట్టును నిలుపుకుంది. విజయం సాధించింది. బీజేపీ అభ్యర్థి సుమన్ గౌర్ గుప్తా 7,825 ఓట్లు సాధించగా, ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి హర్ష్ శర్మ 6,643 ఓట్లు దక్కించుకున్నారు. చారిత్రాత్మకమైన చాందినీ చౌక్ ప్రాంతంలో ఈ విజయం బీజేపీకి రాజకీయ ప్రోత్సాహకంగా పరిగణించడం జరుగుతుంది. బీజేపీకి చెందిన మనీషా దేవి ద్వారకా బి స్థానాన్ని గెలుచుకున్నారు.
షాలిమార్ బాగ్ వార్డులో బీజేపీ మరింత బలంగా రాణించింది. బీజేపీకి చెందిన అనితా జైన్ 16,843 ఓట్లను సాధించారు. ఇది ఈ ఉప ఎన్నికలో సాధించిన అతిపెద్ద విజయాలలో ఒకటి. ఆప్ అభ్యర్థి బబితా రాణా 6,742 ఓట్లను పొందారు. షాలిమార్ బాగ్‌లో జరిగిన ఈ అఖండ విజయం రాజధాని ఉత్తర ప్రాంతాలలో బీజేపీ బలమైన పట్టును ప్రతిబింబిస్తుంది.

**ఉనికిని చాటుకున్న AIFB**
ఢిల్లీ రాజకీయాల్లో సాధారణంగా ఆప్, బీజేపీ మధ్య పోటీ ఉంటుంది. కానీ ఈసారి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ) ఒక స్థానంలో విజయం సాధించడం ద్వారా దృష్టిని ఆకర్షించింది. ఈ ఆధిక్యం కొన్ని వార్డులలో స్థానిక సమస్యలు, ప్రాంతీయ నాయకుల బలమైన ప్రభావాన్ని చూపుతారని మరోసారి సూచిస్తుంది.12 వార్డులలో, వినోద్ నగర్ వార్డులో అత్యంత ఆసక్తికరమైన పోటీ కనిపించింది. పోటీ త్రిముఖ పోటీగా మారింది. బీజేపీ నుండి సరళ చౌదరి, ఆప్ నుండి గీతా రావత్ సహా అనేక మంది స్వతంత్ర, చిన్న పార్టీ అభ్యర్థులు ఈ స్థానంలో పోటీ పడ్డారు. వినోద్ నగర్‌లో సగటు కంటే తక్కువ పోలింగ్ శాతం నమోదైంది. మొత్తం 36.47% పోలింగ్ నమోదైంది. ఇది ఫలితాలను మరింత ఉత్తేజపరిచింది. ఈ సీటును ఎట్టకేలకు బీజేపీ కైవసం చేసుకుని ఎంసీడీపై తన పట్టును పదిలం చేసుకుంది. బీజేపీకి చెందిన సరళ చౌదరి 1,769 ఓట్లతో గెలిచారు.
ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన నారాయణ %-% రాజన్ అరోరా 148 ఓట్లతో గెలిచారు.

## ఈ నెల 20 నుంచి ఏకాగ్రం ఇంటర్నేషనల్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ పోటీలు

**హైదరాబాద్ పెన్ పవర్:**అంతర్జాతీయ చదరంగం పోటీలకు భాగ్యనగరం వేదిక అయింది హైదరాబాద్ హైటెక్స్ లో ఈనెల 20 నుంచి రెండు రోజులపాటు జరగనున్న ఏకాగ్రం ఇంటర్నేషనల్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ పోటీలకు సంబంధించిన పోస్టర్ చెస్ టోర్నమెంట్ వైస్ చైర్మన్ షరీఫ్ , నిర్వాహకులు గిరీష్ రెడ్డి తెలిపారు. చదరంగంలో విశ్వ విజేతలను అందించడమే లక్ష్యంగా ఏకాగ్ర చెస్ అకాడమీ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా ఈ టోర్నమెంట్ కు భారీ మొత్తంలో 22 లక్షల 22వేల 222 రూపాయల ప్రైజ్ మనీని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ కు జాతీయ అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. నాలుగు సంవత్సరాల వయస్సు వారి నుండి ఎంత ఏజ్ ఉన్న వారు సైతం పోటీల్లో పాల్గొనవచ్చు అన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు

## ఎంపీడీఓ కార్యాలయం, ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ తనిఖీ చేసిన జిల్లా వ్యయ పరిశీలకులు



**రాజన్న సిరిసిల్ల: పెన్ పవర్:**గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం, ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు తంగళ్ళపల్లి ఎంపీడీఓ కార్యాలయం, అలాగే జిల్లెల వద్ద ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ను పరిశీలించారు అక్కడ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో నోడల్ అధికారి నవీన్, భారతి, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

## మలిదశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత చారి

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన కాసోజు.శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డిరి స్వగృహంలో బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కె.సి.ఆర్ దీక్షను భగ్నం చేస్తూ తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చడానికి అనాటి ప్రభుత్వం కుట్రలను నిరసిస్తూ కె.సి.ఆర్ కి మద్దతుగా ఆత్మార్పణ చేసుకున్నమొట్ట మొదటి తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంత చారి అని కొనియాడారు.శ్రీకాంత చారి మరణంతో తెలంగాణ ఉద్యమం కె.సి.ఆర్ నాయకత్వములో విద్యార్థి లోకం ఉవ్వెత్తున ఎగిసిపడి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదని అని అన్నారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకు తెలంగాణలో శ్రీకాంత చారి పేరు ఉంటుందని నిరంజన్ రెడ్డి గారు అన్నారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం, న్యాయవా దులు వెంకట్ రామ్ రెడ్డి, అనంత రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ఆవుల. భగవంత్ గౌడ్,వెంకటేష్ సాగర్,తదితరులు ఉన్నారు.

## పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన: జిల్లా కలెక్టర్ కె. హైమావతి



**హైదరాబాద్ పెన్ పవర్:**పంచాయతీ ఎన్నికలు 2025 ప్రక్రియలో భాగంగా కోహెడ మండలంలోని సముద్రాల, బస్వాపూర్ క్లస్టర్ లో మూడవ విడత గ్రామపంచాయతీ నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సముద్రాల క్లస్టర్ లో సముద్రాల, చెంచేల్ చెర్వు పల్లి, మైసంపల్లి గ్రామాలు బస్వాపూర్ క్లస్టర్ లో బస్వాపూర్, నాగసముద్రల, పోరెడ్డిపల్లి, బత్తులవానిపల్లి, ఆరెపల్లి గ్రామాల నామినేషన్ లు స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కి తెలిపారు. జిల్లాలో రెండు విడతల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పూర్తి చేశాం. ఈ రోజు నుండి మూడవ విడతలో 9 మండలాలు అక్కన్న పెట, హుస్నాబాద్, కోహెడ, మద్దూరు, కొమురవెల్లి, చేర్యాల, దుల్మిట్ట, కొండపాక, కుకునూరు పల్లి మండలాల్లో 163 గ్రామపంచాయతీలకు, 1432 వార్డులకు, 48 క్లస్టర్ లలో డిసెంబర్ 3 నుండి 05 వ తేదీ వరకు మూడు రోజులపాటు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ ప్రక్రియ స్వీకరించాలని తెలిపారు. క్లస్టర్ లో అర్ ఓ, ఏఅర్ఓ లు ప్రతి అప్లికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాకే రిసీవ్డ్ స్లిప్ అందజేయాలని తెలిపారు. నామిని అభ్యర్థులు తాకిడి ఎక్కువ ఉన్నట్లయితే రెండు కౌంటర్ లు పెట్టి నామినేషన్లు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్లస్టర్ చుట్టూ 100 మీటర్ల దూరంలో మార్కింగ్ చేసి నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతించాలని చుట్టూ బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్టే శ్రీరామరక్ష ...

**హైదరాబాద్ పెన్ పవర్:**ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్టే శ్రీరామరక్ష అని రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్ తెలియజేశారు. కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్ గౌడ్,తుగ్గలి ఎస్సై బాల నరసింహులు తమ సిబ్బందితో కలిసి బుధవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని నోవి స్కూల్ సమీపంలో హెల్మెట్ డ్రైవింగ్ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనదారులతో సిఐ పులిశేఖర్ మాట్లాడుతూ దూర ప్రాంతమైనా,దగ్గరి ప్రాంతమైనా మోటార్స్ సైకిల్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని,అది మీ ప్రాణ రక్షణకే కాకుండా మీ కుటుంబ రక్షణగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. కొన్ని సందర్భా ల్లో మన తప్పు లేకపోయినా ఎదుటి వ్యక్తుల నిర్లక్ష్యం, అతివేగము వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, అలాంటి సందర్భంలో కూడా హెల్మెట్ మన ప్రాణ రక్షణకు ఉపయోగపడు తుందని ఆయన తెలియజేశారు.కొత్త చట్టాల ప్రకారము హెల్మెట్ ధరించని వారికి అధిక జరిమానాలు విధించబడతాయని, కావున ప్రతి ఒక్కరూ హెల్మెట్ హెల్మెట్ ను ధరించి నలుగురికి ఆదర్శంగా నిలవాలని పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్,తుగ్గలి ఎస్సై బాల నరసింహులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి పోలీస్ సిబ్బంది,ద్విచక్ర వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రాలతో దివ్యాంగుల మానసిక అభివృద్ధి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్: పెన్ పవర్:**భవిత కేంద్రాల్లో ప్రత్యేక విద్యా విధానం ద్వారా దివ్యాంగ పిల్లలు మానసికంగా అభివృద్ధి చెందుతారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన భవిత కేంద్రాన్ని ప్రత్యేక అవసరాలు గల పిల్లల పాఠశాల,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ. భవిత కేంద్రాల్లో ప్రత్యేక పద్ధతిలో విద్యా బోధన ద్వారా దివ్యాంగ విద్యార్థుల్లో ఎంతో మార్పు కనిపిస్తోందని తెలిపారు. చిన్న వయసులోనే భవిత కేంద్రంలో చేర్పిస్తే ప్రత్యేక అవసరాలు గల పిల్లలు తల్లిదండ్రుల అవసరం లేకుండానే సొంతంగా వారి పనులు చేసుకునే స్థాయికి చేరుకోగలరని అన్నారు. జిల్లాలో దివ్య దృష్టి, కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అంధుల, బధిరుల పాఠశాల, భవిత కేంద్రాలను ఎంతగానో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అక్కడ చదివే పిల్లల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. అధికారులకు,



పాఠశాలలు, ఆసుపత్రుల సిబ్బందికి సైగల భాష నేర్పడం ద్వారా బధిరుల భావాలను వారు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. భవిత కేంద్రాల్లో పని చేస్తున్న ప్రత్యేక విద్య బోధించే ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని అన్నారు.అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ. దివ్యాంగుల కోసం జిల్లాలో అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. దివ్యాంగుల పాఠశాలలు, భవిత కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయాలను కల్పించామని తెలిపారు. భవిష్యత్తులో దివ్యాంగ విద్యార్థుల చదువుకు, వారి అభివృద్ధికి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో మల్హోత్ర, విద్యా శాఖ కో ఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్ ఎంఈఓ శ్రీనివాస్, డిఈ కృష్ణ కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.బుధవారం బోధనలో ప్రతి విద్యార్థి పాల్గొనాలి. మహాత్మా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బోధన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. కొందరు విద్యార్థులు పాఠాలు సరిగ్గా చదవకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రతి రోజు పాఠాలు బిగ్గరగా చదవించాలని అన్నారు. బుధవారం భోదనలో ప్రతి విద్యార్థిని భాగస్వామ్యం చేయాలని, ప్రతి ఒక్కరితో పాఠాలు చదివించాలని ఆదేశించారు. విద్యార్థులు పట్టుదలతో నేర్చుకోవాలని, అర్థం కానీ సబ్జెక్ట్ ను ఉపాధ్యాయుల ద్వారా మరోసారి అడిగి తెలుసుకోవాలని తెలిపారు.

# వికలాంగులను ప్రోత్సహిస్తే మరిన్ని అద్భుతాలు సృష్టిస్తారు

**హైదరాబాద్ పెన్ పవర్:**
వికలాంగులను ప్రోత్సహిస్తే మరిన్ని అద్భుతాలు సృష్టిస్తారని, ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ రంగాల్లో కూడా వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్, మా ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్(మిష్) సంయుక్తంగా కేబీఆర్ పార్కు నుంచి జూబ్లీహిల్స్ చెక్పోస్టు వరకు అవగాహన నడకను నిర్వహించారు. ఈ అవగాహన వాక్కు ప్రారంభించిన

నవీన్ యాదవ్ మాట్లాడుతూ సాధారణ వ్యక్తులతో పాటు సమాన అవకాశాలను వికలాంగులకు సైతం కల్పించాలని ఆయన కోరారు. ఒలింపిక్ స్థాయిలో వికలాంగులు పతకాలు సాధిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో రక్షణాత్మక ఉద్యోగ భర్తీలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మిష్ వ్యవస్థాపకురాలు సునీత జి. కుమార్ మాట్లాడుతూ వికలాంగులను సమాజంలో తక్కువ చేసి చూడవద్దని, వారికి కూడా సమాన హక్కులు ఉంటాయని అన్నారు. వారికి కూడా స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ సంస్థలు స్కిల్ డెవపల్మెంట్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల వారిలో కొత్త ఉత్సాహం నెలకొని మరింత ఉత్సాహంగా పని చేస్తారని సూచించారు.

# డిప్యూటీ సీఎం హోదాలో ఉండి మాట్లాడితే కుదరదు





**హైదరాబాద్ పెన్ పవర్:**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రంపై చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. పవన్ కళ్యాణ్ నటుడి హోదాలో ఉన్నప్పటి నుండి తెలంగాణకు వ్యతిరేకంగానే ఉన్నారంటూ ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు.పవన్ కళ్యాణ్ నటుడిగా ఉన్నప్పుడు ఏమి మాట్లాడిన చెల్లింది.. కానీ ఇప్పుడు డిప్యూటీ సీఎం హోదాలో ఉండి మాట్లాడితే కుదరదు అని కవిత స్పష్టం చేశారు.పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజల గురించి ఆలోచించి మాట్లాడాలని, కోనసీమ పాడవడానికి తెలంగాణ నాయకులే కారణమన్న ఆయన వ్యాఖ్యలను ఖండించారు. తెలంగాణ ప్రజలు ఎప్పుడూ దిష్టి పెట్టలేదని, కోనసీమ మాదిరిగా తెలంగాణ కావాలని కోరుకున్నామని తెలిపారు. తెలంగాణ బిడ్డల మనసు గొప్పదని, తాము ఎప్పుడూ జై తెలంగాణ, జై ఆంధ్రా అని అనలేదని, ఆంధ్ర కూడా బాగుండాలని కోరుకున్నామని పేర్కొన్నారు.

## విధి నిర్వహణలో వున్న ఎస్సై మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్లో విషాదంనెలకొంది. విధి నిర్వహణ లో వున్న ఎస్సై సంజయ్ సావంత్ (58) రాత్రి గుండె పోటుతో మృతి చెందారు .1989 బ్యాచ్ కి చెందిన సంజయ్ సావంత్ (58) ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం రాత్రి రాత్రి విధులు నిర్వహిస్తు రెస్ట్ రూమ్ లో కి వెళ్లి కూర్చిలోని కూర్చొని మృతి చెందిరు. రోజు విధులు నిర్వహిస్తున్న ఎస్సై హటాత్తుగా మృతి చెందడంతో పోలీస్ స్టేషన్ లో విషాదం నెలకొంది.

## ఖమ్మం విజయనగరంలో చైన్ స్నాచింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:**నగరంలోని 56వ డివిజన్ విజయనగర్ కాలనీలో చైన్స్ స్నాచింగ్ జరిగింది. మహిళ మెడలో సుమారు 10 గ్రాముల బరువున్న పుస్తెలతాడును దుండగుడు బైక్ పై వచ్చి లాక్కు వెళ్లాడు. మంగళవారం సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో ఘటన జరిగింది. బాధితురాలు నాగజ్యోతి టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం...

**హైదరాబాద్ పెన్ పవర్:**వైకల్యం దేనికైనా అడ్డు రాదని నిరూపించే ఆదర్శనీయులు దివ్యంగులని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. బుధవారం సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్బంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న 12 మంది వృద్ధ దివ్యంగులను హరి అశోక్ కుమార్ సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ ర్యాంపులు వారు నడువడానికి కాదు వారికి గౌరవం కోసం నిర్మించాలన్నారు. వారు సమాజానికి ఒక ఆస్తి అంటూ వారిలో ప్రతిభ ను కనుగొనడానికి మనకు మంచి సంకల్పం కావాల న్నారు . దివ్యంగుల ఆనందం మన ఆనందంగా భావించే రోజు వచ్చి నప్పుడే అదే నిజమైన దివ్యంగుల దినోత్సవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథం, కోశాధికారి వెల్ముల ప్రక్షాస్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, వివిధ సంఘాల ప్రతి నిధులు పూసాల అశోక్ రావు,, ఎం.డి. యాకుబ్, కట్ట గంగాధర్, పబ్బా శివానందం, బి. రాజేశ్వర్,ఓజ్జల బుచ్చి రెడ్డి, బొబ్బటి కరుణ, రాధ, గంగ%శీ% జలజ,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వేగవంతంగా కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్. లత తెలిపారు. బుధవారం జిల్లాలోని మేడిపల్లి మండల కేంద్రంలోని కాచారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం,మరియు రంగాపూర్ గ్రామం, కోరుట్ల మండల కేంద్రంలో రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకొని కొనుగోలు చేసిన వరి ధాన్యంను వెంటదివెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని కొనుగోలు నిర్వాహకులతో పేర్కొన్నారు. ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు. రైతులు తేమ శాతంను పాటిస్తూ కొనుగోలు నిర్వాహకులకు సహకరించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. గోనె సంచుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని సెంటర్ నిర్వహకులతో సమన్వయం చేసుకోవాలని రైస్ మిల్లు యజమానులకు సూచించారు. రికార్డులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని తెలిపారు.

# నామినేషన్ల స్వీకరణ పకడ్బంధీగా నిర్వహించాలి

**జగిత్యాల, పెన్ పవర్:** నామినేషన్ల కేంద్రాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలకు సంబంధించి 6 మండలాల్లోని గ్రామ పంచాయతీల్లోని సర్పంచ్ 119 స్థానాలకు, 1088 వార్డు స్థానాలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా బుధవారం గొల్లపెల్లి మండల కేంద్రం, చిల్వకోడూర్, తిరుమలాపూర్ గ్రామాల్లో మరియు పెగడపెల్లి మండలం నంచర్ల గ్రామంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎన్నికల సంఘం నిర్ధేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు.నామినేషన్ కేంద్రాలలో అవసరమైన మేర సదుపాయాలు ఉన్నాయా అని పరిశీలించారు. మూడవ విడత నామినేషన్లు డిసెంబర్ 3 నుంచి డిసెంబర్ 5 వరకు మూడు రోజులపాటు స్వీకరిస్తారని తెలిపారు. చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున,



అందుకు తగు విధంగా ఏర్పాట్లు మరియు అధికారులందరు సమన్వయం చేసుకోవాలని సూచించారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్లు తిరస్కరణకు గురవుతాయని, అందుకని అభ్యర్ధులు ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భనలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి,గొల్లపెల్లి, పెగడపెల్లి ఎమ్మార్వోలు మాజీద్, ఆనంద్ కుమార్, ఎంపీడీవోలు రవీందర్, ప్రేమ్ సాగర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తొలి విడత సర్పంచ్ ఎన్నికలు..నేడు తుది సమరం షురూ !

**ఉపసంహరణ గడువు బుధవారం నాటితో పూర్తి....**

**డిసెంబర్ 11న తొలి విడుత పోలింగ్, అదే రోజు ఫలితాలు...**

**రాజన్న సిరిసిల్ల: పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సమరం తుది దశకు చేరుకుంది.తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల, ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 3 నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో, ఎన్నికల బరిలో నిలిచిన తుది అభ్యర్థుల జాబితాను అధికారులు అధికారికంగా ప్రకటించనున్నారు.నామినేషన్ల పరిశీలన, అప్పీళ్ల ప్రక్రియ అనంతరం నేడు ఉపసంహరణతో ఎన్నికల చిత్రణ పూర్తిగా స్పష్టం కానుంది.. మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న 5 మండలాల పరిధిలోని 85 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలు 748 వార్డ్ సభ్యుల కోసం ఆశావహులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.అయితే,నామినేషన్ల పరిశీలనలో కొన్ని పత్రాలు తిరస్కరణకు గురికావడం, మరికొందరు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో, సాయంత్రం 3గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా వివరాలను రిటర్నింగ్ అధికారులు (ఆర్.ఓ.) ప్రకటించనున్నారు.పలు గ్రామాల్లో ముఖ్య పార్టీల మద్దతుదారులు బరిలో ఉండగా, కొన్ని చోట్ల స్వతంత్ర అభ్యర్థులు కూడా బలమైన పోటీని ఇస్తున్నారు. ఉపసంహరణ తర్వాత పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల వివరాలను కూడా అధికారులు వెల్లడించే అవకాశం ఉంది. తొలి విడత ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 11, గురువారం పోలింగ్ జరగనుంది.

పోలింగ్ సమయం: ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు.అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి పోలింగ్ కేంద్రాల వద్దే ఓట్లులెక్కించి, వెంటనే ఫలితాలను.ప్రకటించనున్నారు ఫలితాల వెల్లడి అనంతరం గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యుల సమక్షంలో ఉప సర్పంచ్ను ఎన్నుకుంటారు పోలింగ్ నిర్వహణకు సంబంధించి ఎన్నికల అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.ఈ రోజు తుది జాబితాప్రకటనతో ప్రచారం మరింత వేడెక్కనుంది పోటీలో నిలిచిన అభ్యర్థులు తమ గెలుపు కోసం తదుపరి వ్యూహాలను రూపొందించుకోవడంలో నిమగ్నమయ్యారు.

# దివ్యాంగ విద్యార్థులను ఆదరించండి

**జగిత్యాల పెన్ పవర్:** దివ్యాంగ విద్యార్థులను ఆదరించాలని వారందరిని దేవుడిచ్చిన ప్రసాదంగా భావించాలే తప్ప భారంగా భావించరాదని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము అన్నారు. స్థానిక భవితా కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బహుమతుల ప్రధానోత్సవకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఈ. వో హాజరయ్యారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ దివ్యాంగులను ప్రోత్సహించి శారీరక మానసిక ఎదుగుదలకు తోడ్పడాలని వారన్నారు. పి.ఆర్.టి.యు.టి.ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు మాట్లాడుతూ దివ్యాంగులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సాంస్కృతి విభాగాల్లో ఎదగాలన్నారు. దివ్యాంగుల దినోత్సవం ముఖ్య ఉద్దేశము దివ్యాంగులను గౌరవించి వారి అవసరాలను తీర్చి సమాన హక్కులు కల్పించి



సమాజాభివృద్ధిలో భాగస్వాములు చేయాలన్నారు. ఈసందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఐ.ఆర్.ఈ.పిలు రాజేందర్, రాజబాబు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు